
సిరికొండ మండలం చీమన్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


జిల్లాకేంద్రంలో మొక్కలు నాటుతున్న యువకులు


కేక్‌కట్ చేస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు


జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మాజీ మేయర్ నీతూకిరణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఫిబ్రవరి 17 : తెలంగాణ తొలి సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం చేయడంతోపాటు మొక్కలు నాటడం, దవాఖానల్లో పండ్ల పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ సాధించడంతోపాటు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, కార్యక్రమాలను కొనియాడారు.

రూరల్ నియోజకవర్గంలో కేసీఆర్ జన్మదిన వేడుకలతోపాటు ఆర్టీసీ మాజీ చైర్మన్, రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. పలువురు నాయకులు బాజిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.




బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు రాంకిషన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, సీనియర్ నాయకుడు సత్యంరావు హైదరాబాద్‌లో సోమవారం కలిశారు. పుష్పగుచ్ఛాలను అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.
– కంఠేశ్వర్, ఫిబ్రవరి 17


కోటగిరి అనాథ ఆశ్రమంలో మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు


రుద్రూర్ బస్టాండ్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


డిచ్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రక్తదానం చేస్తున్న నాయకులు


ఇందల్వాయిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


జక్రాన్‌పల్లిలో..


ధర్పల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


బోధన్ జిల్లా ప్రభుత్వ దవాఖానాలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఆర్మూర్ దవాఖానాలో రోగులకు పండ్ల పంపిణీ..


మిర్జాపూర్ అమ్మవారి ఆలయంలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కక్కలింగం కృష్ణ


బోధన్ మండలం ఎరాజ్‌పల్లిలో..


భీమ్‌గల్‌లో కేక్ కట్‌చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కమ్మర్‌పల్లిలోని కేసీఆర్ కాలనీలో మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు


మాక్లూర్ మండలం మల్లారం(బి)లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


పోతంగల్‌లో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నవీపేట ప్రభుత్వ దవాఖాన వద్ద..


రెంజల్‌లో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


ఎడపల్లిలోని గోవింద్‌పూర్ హనుమాన్ మందిరం వద్ద..


ఏర్గట్లలోని పార్టీ కార్యాలయం వద్ద..

## మెనూ ప్రకారం భోజనం అందించాలి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కమ్మర్‌పల్లి ఎంపీడీవో

మోర్తాడ్, ఫిబ్రవరి 17: విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నభోజనం అందించాలని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజశ్రీనివాస్ అన్నారు. సోమవారం కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మధ్యాహ్నభోజనం వడ్డిస్తుండగా పరిశీలించారు. వంటపాత్రలు, బియ్యం, కూరగాయలు శుభ్రం చేసిన తర్వాతే వంటచేయాలని ఏజెన్సీ సభ్యులకు సూచించారు. అనంతరం పాఠశాల రిజిష్టర్లను పరిశీలించారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Thirunagari Naveen S/o. Venu Gopal,** Age 36 Yrs, Occ:Business R/o. H.No.2-175/1, Rampur (V), Dichpally (M), Nizamabad (Dist) (Borrower/ Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived" and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The part of Open Plot No.(21) (Towards Northern Side) as per T.L.P.No. 14/2016/DTCPO /NZB. C.NO.102/2016/DTCPO/NZB (Town and Country Planning Nizamabad) being Part of land comprised in Survey No.790/అ/1, admeasuring 125.00 Sq.Yards or 104.51 Sq.Mtrs situated at Dharmaram (B) H/o. Bardipur Village Shivar, Mandal Dichpally, Dist. Nizamabad within Grampanchayat limits of Dharmaram (B), Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad.

**As Bounded by: North:** Plot No.22, **South:** Part of Plot No.21, **East:** Plot No.26, **West :** 33'-0" wide road.

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

### క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఏర్గట్ల, ఫిబ్రవరి 17: మండలంలోని బట్టాపూర్ గ్రామానికి చెందిన యువకులు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. స్థానిక యువకుడు దయానంద్ నాయక్ సోమవారం ఈ పోటీలను ప్రారంభించారు. పాల్గొనే జట్లు ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు ఎంట్రీ ఫీజు రూ.వెయ్యి చెల్లించాలని నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.పది వేలు, ద్వితీయ బహుమతి రూ.ఐదు వేల నగదు, కప్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న జట్లు 8185035654, 8179523239, 7036737505 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు. స్థానిక యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Bheemgal Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Bardal Ganga W/o Bardal Surya,** Age 34 Yrs, Occ:Business, R/o H.No.1-75/3, Pocharam (V) Pedda Kodapgal (M) Jukkal (M), Kamareddy (Dist) on mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE PROPERTY**

The Open Plot lies in Survey No.(408) admeasuring total site area 1350.00 Sq.fts or 150.00 Sq.Yds or 125.41 Sq.Mtrs situated at Mailaram Village of Sirikonda Mandal, Nizamabad district, within the limits of Regn.Sub Dist Bheemgal and Regn.Dist Nizamabad, Grama Sachivalayam Mailaram, M.P.P Sirikonda, Z.P.P Nizamabad

**Bounded as below: North:** Plot of Rajanna, **South :** House of Bala Hamsa **East :** 20'-0" Wide road, **West :** Place of M.R.O Office

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

## వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు


బ్రేకర్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఈ రవీందర్

నవీపేట, ఫిబ్రవరి 17: వేసవిలో నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎస్ఈ (ఆపరేషన్) రవీందర్ పేర్కొన్నారు. సోమవారం జన్నేపలి సబ్‌స్టేషన్‌లో రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 33 కేవీ లైన్‌తో పాటు రూ. 17 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన రెండు బ్రేకర్లను ఆయన స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. జన్నేపల్లి సబ్‌స్టేషన్‌లో అనుకోకుండా లైన్‌లో సమస్య ఏర్పడితే నూతనంగా వేసిన లైన్ల ద్వారా విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్, ఏడీఈ ప్రశాంత్‌రెడ్డి, ఏఈ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి


కంటి పరీక్షల శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి17: వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని డీఎంహెచ్‌వో రాజశ్రీ సూచించారు. పట్టణంలోని ఏరియా దవాఖానను ఆమె సోమవారం తనిఖీ చేశారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ దవాఖానలో వైద్యం అందించాలన్నారు. వైద్యులు సమయపాలన పాటించాలని, దవాఖాన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దవాఖానలో నిర్వహిస్తున్న కంటి శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు అమృతా రాంరెడ్డి, శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

### ముగిసిన బ్రహ్మోత్సవాలు

మాక్లూర్, ఫిబ్రవరి 17: మండలంలోని అడవి మామిడిపల్లి శివారులోని అపురూప వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. చివరి రోజు స్వామివారికి వేదపండితుల ఆధ్వర్యంలో చక్రస్నానం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అమృతలతారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

### విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

మోర్తాడ్, ఫిబ్రవరి 17: పాలెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం క్షేత్ర పర్యటనకు వెళ్లారు. దొన్కల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలను సందర్శించారు. డిజిటల్ బోధన విధానాన్ని తెలుసుకున్నారు. పాఠశాలలోని గ్రంథాలయాన్ని, కిచెన్ గార్డెన్, ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని వేంకటేశ్వరుని ఆలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు జగదీశ్వర్, ప్రమీలారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


దొన్కల్ ఉన్నత పాఠశాలలోని సైన్స్ ల్యాబ్‌లో పరికరాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

### నాణ్యతలేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

భీమ్‌గల్, ఫిబ్రవరి 17: విత్తన వ్యాపారులు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేశ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పల్లికొండలో గడువుదాటినా పొట్టదశకు చేరని వరి పొలాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన రైతులతో మాట్లాడారు. తాము మండల కేంద్రంలోని శివ ఏజెన్సీ నుంచి సూర్యా, శ్రీరామ కంపెనీకి చెందిన విత్తనాలను కొనుగోలు చేసి విత్తినట్లు రైతులు తెలిపారు. ఒకేసారి పొట్టకు రావాల్సిన వరిపైరు పది, అక్కడ అక్కడ మాత్రమే రావడంతో తాము మోసపోయామని అన్నారు. అన్వేశ్‌రెడ్డి మాట్లాడుతూ నాణ్యత లేని, లేబుల్ లేని విత్తనాలను కొనుగోలు చేయవద్దని రైతులకు సూచించారు. జిల్లా అధికారులు విత్తనాలను పరిశోధన కార్యాలయానికి పంపి వాటి నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. విత్తనాలు విక్రయించిన శివ ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట వ్యవసాయ అధికారులు అరవింద్, నాయకులు ఉన్నారు.

### సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

ముప్కాల్ ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో ప్రజలకు నాటిక, పాటలతో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ ఆఫీసర్ నవనీత్ రాజ్, సాగర్, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాల తనిఖీ

ఎడపల్లి, ఫిబ్రవరి17: మండల కేంద్రం శివారులోని బాలికల గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ అంకిత్ సోమవారం తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ గంగాశంకర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంటగది, డైనింగ్‌హాల్‌ను పరిశీలించారు. వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి నాగరాజు గౌడ్ ఉన్నారు.

### స్నేహితురాలికి ఆర్థిక సాయం

మాక్లూర్, ఫిబ్రవరి 17: అడవి మామిడిపల్లి ఉన్నత పాఠశాల 2001-02 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు తమ స్నేహితురాలికి ఆర్థిక సాయం అందజేసి అండగానిలిచారు. తమతో చదువుకున్న చిన్ననాటి స్నేహితురాలు అరుణ(చిన్నాపూర్) కిడ్నీ ఫెయిల్యూర్ కావడంతో పూర్వ విద్యార్థులు సోమవారం రూ.42 వేలను బాధితురాలికి అందజేశారు.

### గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు

వేల్పూర్, ఫిబ్రవరి 17: పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారు మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథపాలకురాలు శ్వేత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాఖ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి అవసరమయ్యే మెటీరియల్ అందుబాటులో ఉన్నదని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### హామీలు అమలు చేయాలి

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి17: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి వెంకట్ డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు గడుస్తున్నా ఉద్యోగాలు కల్పించడం లేదన్నారు.

### కంటి వైద్య శిబిరం

నవీపేట, ఫిబ్రవరి 17: నాళేశ్వర్ గ్రామంలో సోమవారం లయన్స్ క్లబ్ బోధన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 20 మందికి పరీక్షలు చేశారు. మోతి బిందు ఉన్న వారిని అంబులెన్స్‌లో బోధన్ లయన్స్ క్లబ్‌కు తరలించారు. వైద్యులు హన్మాంత్ రావు, రాజు, పోశెట్టి పాల్గొన్నారు.

### ఎరువుల తయారీ కేంద్రం పరిశీలన

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి17: పట్టణంలోని తడిచెత్త నుంచి ఎరువులను తయారు చేసే కేంద్రాన్ని సోమవారం మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

### ఇద్దరికి జైలుశిక్ష

శక్కర్‌నగర్, ఫిబ్రవరి 17: బోధన్ పట్టణానికి చెందిన ఇద్దరికి సోమవారం బోధన్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ శేషతల్పశాయి ఒక్కోరోజు చొప్పున జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. మద్యం తాగి వాహనం నడిపిన బోధన్‌కు చెందిన షేక్ జలాల్, ఆచన్‌పల్లి ప్రాంతంలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన మరో వ్యక్తిని న్యాయస్థానంలో హాజరు పర్చగా వారికి న్యాయమూర్తి ఒక్కరోజు జైలుశిక్ష విధించినట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు.

### పేకాట కేసులో పది మందికి..

బోధన్ రూరల్, ఫిబ్రవరి 17: పేకాట కేసులో పది మందికి జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పు చెప్పారు. బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాడుతూ పట్టుబడిన పది మందిని పోలీసులు సోమవారం మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. నిందితులకు ఒక్క రోజు జైలు శిక్షతోపాటు ఒక్కొకరికీ రూ.వెయ్యి జరిమానా విధించినట్లు రూరల్ ఎస్సై మశ్చేందర్‌రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలి


తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కోటగిరి గ్రామస్తులు

కోటగిరి, ఫిబ్రవరి 17 : మండలకేంద్రంలోని తహసీల్ కార్యాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఓ వర్గానికి చెందిన వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, కబ్జాకు గురికాకుండా చూడాలని కోటగిరి గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కోటగిరి తహసీల్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. తహసీల్ కార్యాలయం పక్కనే 1314 సర్వే నంబర్‌లో 15 గుంటల భూమితో పాటు వాటి పక్కనే ఉన్న 161 బీటీ రోడ్డు హద్దులను సైతం కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కబ్జాకు గురవుతున్న భూమికి సర్వే చేపట్టి, హద్దులు ఏర్పాటు చేయాలని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం వినతిపత్రాన్ని గిర్దావర్ సయ్యద్ హుస్సేన్‌కు అందజేశారు. గాండ్ల శ్రీనివాస్, పుల్లెల మోహన్‌రావు, ఏముల నవీన్, రాజు, పత్తి సతీశ్, మామిడి శ్రీనివాస్, దయానంద్, వడ్ల శ్యామ్ పాల్గొన్నారు.

### తెలంగాణకు బీజేపీతో ఒరిగిందేమీ లేదు

- **జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

కంఠేశ్వర్, ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్రానికి బీజేపీతో ఒరిగిందేమీ లేదని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని భూమారెడ్డి కన్వెన్షన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు ఆలస్యానికి ప్రధాన కారణం బీజేపీ అని విమర్శించారు. ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి, బడ్జెట్‌లో తెలంగాణకు తెచ్చింది గుండుసున్నా అన్నారు.

### ఉచిత వైద్యశిబిరం

రుద్రూర్, ఫిబ్రవరి 17 : మండలకేంద్రంలోని వీరభద్రాలయ పరిధిలో జీవన్‌సేవ గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అన్ని రకాల వ్యాధులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి, ఆయుర్వేదిక్ మందులు పంపిణీ చేశారు. మోకాళ్ల నొప్పులు ఉన్న వారికి ఫిజియోథెరపీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు దేవ్‌కటే నాగనాథ్, హకీం, చంద్రశేఖర్, వెంకన్న, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

### విధుల్లోకి ఉపాధ్యాయులు

సిరికొండ, ఫిబ్రవరి 17 : 2008 డీఎస్సీకి చెందిన ఉపాధ్యాయులు సిరికొండ ఎంఈవో కార్యాలయంలో సోమవారం రిపోర్ట్ చేశారు. మండలానికి 16 మంది ఉపాధ్యాయులు రావాల్సిఉండగా 12 మంది రిపోర్ట్ చేశారని ఎంఈవో రాములు తెలిపారు. ఉన్నత పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలకు 10 మంది ఉపాధ్యాయుల నియామకపత్రాలపై ఎంఈవో సంతకం చేశారు. మరో నలుగురు ఉపాధ్యాయులు రావాల్సిఉన్నదని తెలిపారు.

### దుప్పట్ల పంపిణీ

కోటగిరి, ఫిబ్రవరి 17 : మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 34 మంది అనాథ పిల్లలకు బాలమిత్ర ఫౌండేషన్ –హైదరాబాద్ ఆధ్వర్యంలో దుప్పట్లు, ప్లేట్లు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కో–ఆర్డినేటర్ రమేశ్‌బాబు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సవితారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.